**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.09.2018.**

**<u>పేటెంట్ హక్కులు లేకుండా వివిధ పుస్తకాలను ముద్రించి విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్</u>**

పబ్లిషర్స్ యొక్క అనుమతి లేకుండా, ఎటువంటి పేటెంట్ హక్కులు పొందకుండా వివిధ అంశాలపై ప్రచురించిన ఖరీదైన పుస్తకాలను అక్రమంగా అచ్చువేసి, వాటిని ముంబైయ్ తరలించి విక్రయిస్తున్న నిందితుడిని ది.09.09.2019న విజయవాడ టూటౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మురళీకృష్ణ వారి సిబ్బందితో కలసి అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి వివిధ అంశాలకు సంబంధించిన మొత్తం 1240 పుస్తకాలను మరియు ప్రింటింగ్ యంత్రం, బైండింగ్ యంత్రం, కట్టర్ మిషన్, యక్స్‌పోజ్ హీటర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి పంజాసెంటర్‌కు చెందిన మహ్మద్ బాషి (31) అలియాస్ బాషా అనే వక్తి గొల్లపాలెంగట్టు ప్రాంతంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించి విలావవంతంగా జీవించాలనుకున్న మహ్మద్ బాషీ గత కొంత కాలంగా విదేశాలకు సంబంధించిన పలు పుస్తకాలను పేటెంట్ హక్కులు పొందకుండా అచ్చు వేస్తూ, వాటిని గుట్టుచప్పుడు కాకుండా ముంబైక్ తరలించి విక్రయిస్తున్నాడు. బాషీ అక్రమంగా అచ్చువేసిన వాటిలో ప్రముఖ రచయితలు వ్రాసిన **(1) యుకెన్ ఎచ్చీవ్ మోర్, (2) డైరీ ఆఫ్ ఏ వింపికిడ్ ది గెట్‌వే, (3) అండ్‌దెన్ దేర్ వేర్ నాన్ (4) డైరీ ఆఫ్ ఏ వింపీ కిడ్ డబుల్ డౌన్, (5) ఐ టూ హేడ్ ఏ లవ్ స్టోరీ మరియు (6) పౌలో కోయ్‌హో** తదతర పుస్తకాలు ఉన్నాయి.

గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న ఇతతంగం గురించి సమాచారమందుకున్న టూటౌన్ పోలీసులు నిందితుడిని ది.09.09.2018న అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి వివిధ అంశాలకు సంబంధించిన మొత్తం 1240 పుస్తకాలను మరియు ప్రింటింగ్ యంత్రం, బైండింగ్ యంత్రం, కట్టర్ మిషన్, యక్స్‌పోజ్ హీటర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అరెస్ట్ చేసిన నిందితుడిపై గతంలో కమీషనరేట్ పరిధిలో కాపీరైట్ చట్టం ప్రకారం కేసులు నమోదై ఉన్నాయి.

--xx--